# హృదయం ముంగిట్లో

◆ అనిత వొజ్జల ◆

**హైద్రాబాద్ నుండి ఢిల్లీ వెడుతున్న ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్ శరవేగంతో దూసుకుపోతోంది.**

అపుడు సమయం రాత్రి పది... పదకొండు మధ్య కాస్త ఎక్కువ తక్కువ పిచ్‌లతో వచ్చే రైలు ఇంజను శబ్దం తప్పా... ఇంకే చప్పుడు వినిపించటం లేదు... ప్రయాణీకులంతా గాఢ నిద్రంలో మునిగివున్నారు.

ఫస్ట్ క్లాస్ కూపేలో కూర్చొని నవల చదవసాగింది సాహిత్య. కళ్ళు పుస్తకాన్నే చూస్తున్నా... ఆమె ఆలోచనలు మాత్రం వాస్తవంతో సంబంధ లేకుండా ఆమె ప్రయాణిస్తున్న ఎ.పి. ఎక్స్‌ప్రెస్‌కన్నా వేగంగా వరుగెత్తుతున్నాయి.

"ఛీ... పాడు ఆషాఢ మాసం! అసలు దీన్నెవరు కనుక్కున్నారో... చిలకా గోరింకల్లా వుండే కొత్త దంపతులు ఉసురు వాళ్ళకి తప్పకుండా తలుగుతుంది.

"ఎందోయ్! నెల రోజులేగా... కళ్ళు మూసి తెరిచేంతలో అయిపోతాయి అని ఆయనన్నారు కాని... పాపం... ఆయన ఈ నెల రోజులు అడ్డమైన హోటళ్ళలో నానా గడ్డి తిని ఎంతగా చిక్కిపోతారో ఏమో...

"ఎలా... పోతే పోనీ... నాకేంటి? నే చెబితే విన్నాడా? మిమ్మల్ని విడిచి వెళ్ళలేనండి. 'ఆషాడం... గీషాడం' ఏం లేదండి. నేను మా పుట్టింటికెళ్ళను అని ఎంతగా చెప్పాను?"

"అది కాదు సాహిత్యా... మనకు కొన్ని సాంప్రదాయాలు వున్నాయి కదా... ఒకవేళ వాటిని ధిక ్కరిస్తే... రేపేమైనా జరిగితే ఇందు వల్లే జరిగిందని అనకుండా వుంటుందా ఈ సమాజం? సాంప్రదాయం కోసం కాకున్నా... ఈ సమాజం కోసం...

"గోటు హెల్ దిస్ బ్లడీ సోసైటీ... ఆయ్ కాంట్ లివ్ వితవుట్ యూ..."

"కనీసం నా కోసమైనా... ఈ నెలరోజులు మీ పుట్టింట్లో గడిపిరా సాహిత్యా..." అంటూ గడ్డం పట్టుకొని బ్రతిమిలాడితే... ఆ పాలుగారే బుగ్గలను చూస్తూ... ఒప్పుకోక తప్పిందా..." అనుకునేసరికి అకస్మాత్తుగా నవ్వొచ్చిందామెకు.

"నా కనిపిస్తుంది. నిజంగా మా ఆయన లాంటివారు ఈ లోకంలో వున్నారా అని...? పెళ్ళయి మూణ్నెల్లే అయినా ముప్పయ్ సంవత్సరాలు కలసి కాపురం చేసిన అనూభుతి"

"కాదు మరి... ఐదు గంటలకు ఆఫీసయి పోగానే ఠంచనుగా ఐదున్నరకల్లా ఇంట్లో ఉంటారు. రాగానే స్కూల్‌కెళ్ళొచ్చిన చంటి పిల్లాడ్లా ఒకటే అల్లరితో తెల్లారి మళ్ళీ ఆఫీసుకు వెళ్ళేవరకూ క్షణం కూడా వృధా చేయడు... మరి ఈ నెల రోజుల విరహాన్ని ఎలా భరించగలను? ఏ ఆడదైనా భర్త ప్రేమ తప్పా... ఇంకేం కోరుకుంటుంది? నాలాంటి అదృష్టవంతులు ఈ లోకంలో ఎంత మంది వున్నారు" అనుకునేసరికి అప్రయత్నంగా ఆమె పెదవులు విచ్చుకున్నాయి.

"అవును... ఏ వస్తువునైనా ఇంతే... దగ్గర లేనపుడే విలువ తెలిసి వస్తుందంటారు... తిరిగి వచ్చాక ఆడగాలి రోజుకు ఎన్నిసార్లు వలవరించావని... ఇలా ఆమె ఆలోచనలు అంతం లేకుండా సాగుతూనే ఉన్నాయి.

తనను తాను కంట్రోలు చేసుకుంటూ పుస్తకంలో తల దూర్చింది.

"ఆకాశంలా నువ్వు దూరంగా వున్నంత సేపు

సముద్రుడిలా నేను కూడా ఒంటరి వాడ్నే..."

అని చదవగానే... మళ్ళీ భర్త ఆలోచనలు మొదలు అయ్యాయి.

ట్రైన్ చిన్న జెర్క్ ఇచ్చేసరికి ఉలిక్కిపడి ప్రక్కకు చూసింది.

కిటికీ అవతలి వైపు చిమ్మ చీకటి... అక్కడక్కడా ఆకాశంలో చుక్కలు నిశరాత్రిలో నిశ్శబ్దం ఫక్కుమన్నట్లు మినుక్కు మినుక్కుమంటున్నాయి... ఎక్కడో దూరంగా ఉన్న ఇళ్ళలో లైట్లు ఎడారిలో ఎండమావుల్లా నోరూరిస్తున్నాయి... చెట్లు చీకట్లో జుట్లు విరబోసుకున్న దయ్యాల్లా నిలుచునే తిరిగి వెక్కిరిస్తూ వెనక్కు వెడుతున్నట్లున్నాయి.

నీలాకాశాన్ని నీలివర్ణ మేఘాలు క్రమ్మి నిశాచరాలకు స్వాగతం చెప్తున్నట్లు వుంది.

నిశి రాత్రిలో రైలు శబ్దం కీచురాళ్ళ రోదనకు

◆ ◆ ◆

**గోటు హెల్ దిస్ బ్లడీ సొసైటీ...**
**ఆయ్ కాంట్ లివ్ వితవుట్ యు**

◆ ◆ ◆

మెరుపులు... వెనువెంటనే ఉరుములు... త్వరలో వర్షం రాబోతుందన్న సూచనగా అయినా వీటితో నాకేం సంబంధం లేదన్నట్లు... సిన్సియర్ వర్కర్‌లా ముందుకు దూసుకు పోతున్నది ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్.

నన్నని తుంపరతో మొదలైన వర్షం క్రమ



గుడ్లగూబ చేసే ప్రతిధ్వనిలా వుంది.

కిటికీలోంచి ఈదురుగాలి రివ్వుమని దూసుకొస్తూ ఆమె ముఖాన్ని తాకి ముంగు రులతో పరాచికాలాడుతుంది.

ఆకాశంలో ఏ మూలో కారు మబ్బుల ఘర్షణలో పుట్టిన కాంతి పుంజం తళుక్కుమని పలకరిస్తూ వెనుకే భయంకరంగా గర్జించింది. ముఖం మీద ఎవరో గట్టిగా చరిచినట్లు అన్పించింది. కనుకొనుకుల్లో కొన్ని రక్తనాళాలు తెగిపోయిన ఫీలింగ్... ఆ తర్వాత నీళ్ళు ఊరడం మొదలయ్యింది.

అంతవరకూ ఆ ఫస్టుక్లాసు కూపేలో ఒక్కామెనే వున్నా ఏమీ అనిపించలేదు. కానీ... ఆమెలో ఇపుడు సన్నగా వణుకు... హృదయంలో అలజడి మొదలయ్యింది.

మళ్ళీ మేఘాల గర్జనలూ... వాటి తాలూకు

## వినోద్‌ను ఆకట్టుకుంది



అనూప్ జలోటా నిర్మిస్తున్న 'సనమ్ ఓ సనమ్' చిత్రానికి రీనారాయ్ చెల్లెలు 'బర్లారాయ్' దర్శకత్వం వహిస్తున్న విషయం తెలుసున్నదే! ఆమె దర్శకత్వం మీద అసంతృప్తిగా వున్న వినోద్‌ను తన చిలిపిమాటలతో, చేష్టలతో ఆకట్టుకుంది. అందువల్లనేనేమో ఆమె దర్శకత్వం వహిస్తున్న చిత్రంలో తన కొడుకు 'అక్షయ్'ను హీరోగా ఒప్పుకున్నాడు.

క్రమంగా పెద్దదైంది. కిటికీ మూసేసి ఓసారి రిస్ట్ వాచ్ వంక చూసుకుంది. సమయం పన్నెండున్నర...

అపుడు ఆమెలో మెల్లిగా టెన్షన్ బయలుదేరింది. హైదరాబాద్ చేరాలంటే ఇంకా ఐదు గంటలు గడవాలి. నిద్ర పోవడం తప్పా ఇంకో ఉపాయంలేదు" అంటూ పడుకున్న కాసేపటికి మాగన్నుగా నిద్రపట్టింది.

"టక్... టక్..." కూపే డోర్ మీద ఎవరో కొడుతున్న శబ్దం.

ఉలిక్కిపడి లేచింది సాహిత్య.

కూపే డోర్ మీద మళ్ళీ టక్... టక్...మన్న శబ్దం.

ఆలోచనల నుండి తేరుకొని కిటికీ తెరిచింది. బయట వర్షం కుండపోతగా కురుస్తుంది. చిమ్మ చీకటికి ధాటిగా వర్షం తోడవటం వల్ల బయట అంతా అస్పష్టంగా అనిపించిదామెకు.

కిటికీ మూసి సీట్లో కూర్చోబోతున్నంత లోనే మళ్ళీ కూపే డోర్ దగ్గర శబ్దం... ఆమె గుండెలో డిప్... డిప్‌మన్న శబ్ధం... తలుపు తీయాలా... వద్దా అన్న సందిగ్ధం...

వన్... టూ...

"టీ...సీ...ని తలుపులు తెరవండి" అని వినిపించింది.

ఆమె మొహంలో చిన్న రిలీఫ్... తుఫాను ముందర వచ్చే ప్రశాంతతలా...

"ఓహ్... టికెట్ కలెక్టరా! ఎవరా అనుకొని హడలి చచ్చాను..." అంటూ పైట సర్దుకొని తలుపులు తెరిచింది.

తెరవడమే ఆలస్యం...

ఏం జరుగుతుందో అర్ధమయ్యేలోపే ఆమెను త్రోసుకుంటూ లోపలికొచ్చాడో యువకుడు... చేతిలో తళతళమని మెరుస్తూ కత్తి.

ఆ క్షణం ఏమి జరుగుతుందో అర్థం కాలేదామెకు. అర్థమయిన మరుక్షణం మెదడంతా మొద్దుబారిపోయింది. కెవ్వుమన్న కేక గొంతు దాటి బయటకు రాలేక... భయంతో వెనుక్కు మళ్ళింది.

గుండెలోని దుఃఖాన్ని బయటికి రాకుండా మునిపళ్ళ సహాయంతో క్రింది పెదవి బలవంతాన అదిమి పట్టి కళ్ళెత్తి అతనివైపు చూసింది.... భయంగా... ఆరెళ్ళ అమ్మాయి తన రెండు కళ్ళ నింత చేసుకొని చందమామ పుస్తకంలో రాక్షసుణ్ణి చూసినట్లు... అలాగే విస్తుబోయి చూస్తూ... భయం లావాలా ఉప్పొంగి... గొంతును చీల్చుకొని బయటికి వచ్చినపుడు కెవ్వుమని అరవబోయింది.

అంతే... ఒక్క ఉదుటలో ఆమెను సమీపించి... "ఉష్..." అన్నాడు. తన చూపుడు వ్రేలు ఆమె పెదవులపై నుంచి... మంత్రం వేసినట్లు గొంతులోని శబ్ధం గొంతులోనే సమాధి అయ్యింది... భయం... భయంగా... చూడ్డం తప్పా ఇంకేం చెయ్యలేకపోయింది.

కూర్చోమన్నట్లు సైగ చేస్తూ కూపే తలుపులు మూసి లాక్ చేసాడు.

ట్రాన్స్‌లో వున్న దానిలా తన సీటు మీద కూర్చుంది.

ఎదురుగా వున్న సీట్లో అతను కూర్చొని సూటిగా ఆమెకేసి చూస్తున్నాడు.

అతను ఆరడుగుల పొడవుంటాడేమో... దృఢంగా బలిష్టంగా వున్నాడు. జుట్టు మాటిమాటికి మొహం పైన పడుతుంది. మొహంలో ఊహకందని స్పష్టమైన క్రౌర్యం కదలాడుతుంది. బోన్‌లోనుంచి మొదటిసారి బయటకొచ్చినసింహమంత ఫెరోషియస్‌గా వున్నాడతను... ముఖ్యంగా అతని కళ్ళు కొండచిలువలా అమాంతం మింగేసేటట్లున్నాయి... 'అమ్మో...' అంటూ గట్టిగా కళ్ళు మూసుకుంది.

◆ ◆ ◆

**ఆమెను త్రోసుకుంటూ లోపలికొచ్చాడో యువకుడు. చేతిలో కత్తి వుంది**

◆ ◆ ◆

రెండు నిమిషాల తరువాత కళ్ళు తెరిచి బెదిరిన జింకలా తలెత్తింది. అతను దీర్ఘంగా ఏదో ఆలోచిస్తున్నాడు... అతని నోటిలో సిగరెట్... ఎర్రగా... భయంకరంగా... తన పాలిట శత్రువులా... అతని ప్రక్కనే చాకు... అప్పుడే తలెత్తి అతను కూడా ఆమె వైపు చూసాడు... అతనలా చూసేసరికి ఆమెపై ప్రాణాలు పైనే పోయాయి. వెంటనే తల దించుకుంది.

అయినా... హృదయంలో ఎన్నో ఆలోచనలు... ఆ సిగరెట్‌తో నన్ను కాల్చుతాడా...? చీర అంటు పెడుతాడా.... లేక జుట్టునా...? ఆహా.... మొదట నా ఒంటి మీది బంగారమంతా లాక్కుంటాడేమో..." అని అనుకుంటున్నపుడు అతను చేతిలోని సిగరెట్‌ను క్రింద వేసి బూటుకాలితో నలిపాడు... కర్కశంగా... కసిగా...

అతని మొహంలోని కసిని చూసిన ఆమె హృదయం పిండేసినట్లయ్యింది.

"ఇతనెవరూ...? ఎందుకొచ్చాడు? నన్ను చంపడానికి వచ్చాడా? లేక... మరో దురుద్దేశంతో వచ్చాడా?"

"ఇతన్ని ఇంతకు ముందెక్కడో చూసినట్లనిపిస్తుంది... ఎక్కడ? ఎక్కడచూసాను?"

"ఇంతకీ ఇతనెందుకొచ్చాడు... అందుకేనా? అమ్మో... లేకుంటే... ఒంటరిగా వున్న ఆడదాన్ని... అందులోనూ అందంగా యవ్వనంలో వున్న దాన్ని... చూస్తూ... చూస్తూ వదులుకోనె మంచి మనసు ఈ ప్రపంచంలో ఎంత మంది మగాళ్ళకి వుంటుంది?"

ఆమె ఆలోచనలు ఆమెకు మరింత భయాన్ని కలిగించాయి.

ట్రైన్ కాస్త వేగాన్ని పుంజుకుంది. కళ్ళు మాత్రమే త్రిప్పి రిస్ట్ వాచీ వంక చూసుకుంది.

అర్థరాత్రి రెండవుతుంది.

మనసులో దేవుణ్ణి ప్రార్థించి... కళ్ళు తెరిచింది.

అలా కాస్త సమయం గడిచింది.

మనసులో ఎంత వద్దనుకున్నా అతని వైపు చూసింది.

కర్చీఫ్ రెండు కొనలని మొహానికి సగం అడ్డంగా పెట్టుకున్నాడు. పైన రెండు కళ్ళు భయంకరంగా రక్తవర్ణంలో... ప్రపంచంలోని క్రౌర్యాన్నంతా కూడగట్టుకొని... దేన్నో చంపేయ్యాలి... రక్తం తాగేయ్యాలి... అన్నంత క్రూరంగా వున్నాయి...

ఆ కర్చీఫ్‌తో నా మెడను గట్టిగా ఉరివేస్తాడా... అది సరిపోతుందా... మీటరు పొడవుందిగా... సరిపోతుందేమో... మెడ చుట్టూ ముడివేసి అటూ ఇటూ లాగితే... బాప్రే... ఆపైన ఊహించుకోవడానికి కూడా ధైర్యం చాలలేదామెకు.

గుండె 'లబ్‌డబ్' బీట్స్ ఆమెకు స్పష్టంగా వినిపించసాగాయి.

బలవంతాన తనను తాను కంట్రోలు చేసుకుంటూ "ఏ... ఏ... ఏమండీ... మీ... మీ... రూ... మిమ్మల్ని... మీ..."

ఛటుక్కున కోడేత్రాచులా కూర్చున్న చోట్నించి లేచాడతను.

ఏమో చెప్పాలనుకున్న ఆమె గొంతు అక్కడే ఆగిపోయింది. అంతే... అప్పటివరకూ కూడ గట్టుకున్న ధైర్యమంతా నీరు నింపిన బెలూన్‌ను సూదితో పొడిచినట్లు 'టప్' మని వగిలిపోయినట్లయ్యింది.

లేచి ఒక్కొక్క అడుగు ముందుకు వేస్తూ ఆమె వైపుకు రాసాగాడు.

అతని చేతుల్లోని కత్తి... ఆమె పాలిట మారణాయుధం తళుక్కున మెరువసాగింది.

ఆమె హృదయంలో భయం ఉప్పెనలా ఉప్పొంగసాగింది.

"అయిపోయిందండీ... అంతా అయిపోయింది... ఆషాఢమని నన్ను స్మశానానికి పంపావ్..."

"ఒకటి... రెండు... మూడు... మూడే అడుగులు... మూడు క్షణాలు... ఆ తరువాత ఇతను నన్ను చంపబోతున్నాడు. లేకుంటే చెయ్యకూడనిదేదైనా చేసి చంపేస్తాడు... నేనె లాగు బ్రతకను. ఇక నేను వెళ్ళిపోతున్నానండీ... ఘనం సంతోషంగా వుండటం ఆ దేవుడు కూడా భరించలేకపోతున్నాడేమో..." అని మనసులోనే భర్తకు వీడుకోలు చెప్పుకుంది.

అప్పటికే అతను ఆమెకు చేరువగా వచ్చాడు. ఆమెకు కొన్ని అంగుళాల దూరంలో అతను... అరిచే ధైర్యం కూడా లేదు... కళ్ళు తెరుచుకోమంటే తన చావు తనే చూసుకోవలసి వస్తుందని జడుసుకొని కళ్ళు మూసుకుంది. ఎంత గట్టిగా మూసుకుందంటే ఇక జీవితంలో మళ్ళీ తెరుచుకోనూ అన్నట్లు చివరిసారిగా దేవుణ్ణి, దేవునిలాంటి భర్తను గుర్తు చేసుకొని కళ్ళు మూసుకుంది.

కాలమానంలో అతి చిన్నదైనా 'క్షణమే' ఆమెకు అతి భారమైన యుగంలా గడువసాగింది.

ఒకటి... టప్ (గుండె శబ్దం)

రెండు... టప్... టప్...

మూడు... టప్... టప్... టప్...

నాలుగు... ఐదు... ఆరు... టప్... టప్... టప్... టప్... పది క్షణాలు గడిచాయి... అయినా... అక్కడి వాతావరణంలో మార్పులేదు.

అప్పుడు మెల్లిగా కళ్ళు తెరిచిందామె.

ఎదురుగా సీట్లో కూర్చొని ఆపిల్ కట్ చేసుకొని ఆత్రంగా తింటున్నాడతను.

క్షణకాలం అతని మీద భయం స్థానంలో జాలి కలిగింది. "పాపం... ఎన్ని రోజులు నుంచి పస్తులున్నాడో..." అనుకుంటూ ప్రక్కకు చూసింది.

ఢిల్లీ స్టేషన్‌లో తినమని భర్త కొనిచ్చిన ఆపిల్ ఒకటి ప్రక్కనే బ్యాగులో వెక్కిరిస్తూ కనిపించింది. అతను దాన్ని తీసుకోవడానికి వస్తే... తను చంపడానికి కొచ్చినట్లు భయపడింది.

రెప్ప వాల్చటం కూడా మరిచిపోయి అతన్నే చూడసాగింది. ఇతన్నెక్కడో చూసినట్లే అనిపిస్తుంది... కానీ... ఎక్కడ చూసాను... బాగా పరిచయమున్న ముఖం వలె వుంది... ఎవరబ్బా... అనుకుంటూ ఎంత తీవ్రంగా ఆలోచించి బుర్ర వేడెక్కింది కాని అతన్ని ఎక్కడ చూసిందో గుర్తుకు రాలేదు.

ఆమె ఆలోచనలను త్రెంచుతూ... కర్కశమైన గొంతుతో "అయిదు గంటలు ఆశ్రయాన్ని ఇచ్చినందుకు థ్యాంక్స్" అంటూ ఆమె సమాధానం కోసం ఎదురు చూడకుండా తలుపు తీసుకొని వెళ్ళిపోయాడతను.

అయినా ఆమెకు టెన్షన్ తగ్గలేదు... కూపే లాక్ చేసుకొని సీట్లో జారగిలబడిపోయింది.

ఆ తరువాత...

ఇంటికెళ్ళాక కూడా ఆమె మనసు స్థిమిత పడలేదు.

ప్రతీ రోజు రాత్రి కలలో చంపేస్తానంటూ అతనే... కనిపించేవాడు.

అలా పది రోజులు గడిచాక ప్రొద్దున్నే పేపర్ తిరగేస్తున్న ఆమె కళ్ళు ఓ చోట నిశ్చలంగా ఆగిపోయాయి.

"ప్రముఖ నక్సలైటు నాయకుడు విశ్వక్రాంతి రణదేవ్ పోలీసుల ఎన్‌కౌంటర్‌లో మరణించాడు" అని అతని ఫోటోతో సహా పడింది. ఆమె హృదయంలోని గరళాన్ని కడిగేసినట్లు సంతోషపడింది. మళ్ళీ... ఏదో బాధ... అప్రయత్నంగా...

ఆ తరువాత వారంలో అతడి నుంచి ఆమెకు లెటర్ వచ్చింది. ట్రైన్ ప్రయాణం తరువాత రోజు వ్రాసింది. అందులోని సారాంశమేమంటే... ఆ రోజు ఆమె ట్రైన్‌లో తన మనసులో ఊహించుకున్నదంతా... తన కళ్ళకు కట్టినట్లు వ్రాసాడు. "రూపాన్ని చూసి... అంత తేలిగ్గా మనుష్యులపై అప నమ్మకాన్ని పెంచుకోవద్దని... నక్సలైట్లు సామాన్య ప్రజలను ఏమి చెయ్యరని" వ్రాసాడు. కాస్త ముందర ఈ ఉత్తరం అందితే ఎంత బాగుండు అనుకుంది.

ఆమెపై అమెకు చెప్పలేనంత సిగ్గుతో పాటు... అతని ఫోటోను చూడగానే... ఓ కన్నీటి బొట్టు చెక్కిలి మీది నుంచి జారి ఎదలోయలో పడినపుడు అతని జ్ఞాపకాలు ఆమె హృదయం ముంగిట్లో సమాధి అయ్యాయి. ◆

## 'అమితాబ్' తీరే వేరు!



నిర్మాతల కష్టసుఖాలను అర్థం చేసుకోవడంలో 'అమితాబ్ బచ్చన్'ను ముందుగా చెప్పుకోవాలి. కొందరు నటీనటులు లాగ నిర్మాత ఖర్చుమీద సెట్లో పుట్టినరోజు వంటి పండగలు జరుపుకోవటానికి వ్యతిరేకి ఆయన. ఆయనెప్పుడూ తన హెయిర్ డ్రెస్సర్, మేకప్ మేన్, డ్రైవర్స్ బత్తాలు, పెట్రోలు ఖర్చులు నిర్మాత నుంచి వసూలు చెయ్యడు. తన జేబు నుంచి చెల్లిస్తాడు.